

# కొత్తగూడెం నుండే పోటీ చేస్తా....

- న్యాయం గెలిచింది అన్యాయం ఓడింది
- ప్రజాస్వామ్యం న్యాయస్థానాలపై సంపూర్ణ విశ్వాసం ఉంది
- తెలంగాణ జాతిపిత కెసిఆర్ కు రుణపడి ఉంటా
- కొత్తగూడెం ప్రజల అపూర్వ స్వాగతంతో జన్మ ధన్యమైంది
- కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు
- ఎమ్మెల్యే వనమాకు అపూర్వ స్వాగతం

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 10 ( మనం ప్రతినిధి) :** రాబోయే ఎన్నికల్లో కొత్తగూడెం నుండే పోటీ చేస్తానని ఎంఎల్ఏ వనమా పేర్కొన్నారు. తనకు కొత్తగూడెం ప్రజలు ఇచ్చిన అపూర్వ స్వాగతంతో తన జన్మ ధన్యమైందని, తాను మీ వాడినని ప్రతి కుటుంబంలో అన్నని, తమ్ముడిని, కుటుంబ సభ్యుడినని, తాను బతికున్నంత వరకు నియోజకవర్గ ప్రజలను గుండెల్లో పెట్టుకుంటానని అన్నారు. న్యాయం తన వైపు ఉందని, న్యాయమే గెలిచిందని తుది శ్వాస విడిచే వరకు కొత్తగూడెం నియోజకవర్గ సేవలోనే ఉంటానని వనమా ఉద్వేగంగా తెలిపారు. తనకు ప్రజాస్వామ్యం న్యాయస్థానాల పట్ల అచంచల విశ్వాసం ఉందని, కొత్తగూడెం ప్రజల నుండి తనను ఏ శక్తి విడదీయలేదని, 20 సంవత్సరాల







పాటు సర్పంచిగా, మునిసిపల్ చైర్మన్ గా, నాలుగు సార్లు ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేశానని, ఈ ప్రస్థానం అంతా కొత్తగూడెం ప్రజల ఆశీర్వాదంతోనే జరిగిందని, ఎన్నో కుట్రలు, కుతంత్రాలు దాటుకొని 40 ఏళ్ళుగా రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నానని ఎమ్మెల్యే వనమా ఉద్వేగంగా తెలిపారు. వచ్చే ఎన్నికలలో కొత్తగూడెం నుండే పోటీ చేస్తానని, కొత్తగూడెంలో ఎన్నో విధాలుగా అభివృద్ధి చేసిన తనకు విజయం తథ్యమని, తాను ఇక్కడే పుట్టి పెరిగిన స్థానికుడనని, బీసీ కులానికి చెందిన వ్యక్తినని, రేపటి నుండే కార్యాచరణలో దిగుతానని, కొత్తగూడెంని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తానని, తన నియోజకవర్గానికి ఎటువంటి అభివృద్ధికైనా సరే ఎన్ని నిధులైనా సరే సీఎం కేసీఆర్ ఇస్తానని హామీ ఇచ్చారని, ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటానని 2లో..




# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శుక్రవారం । 11 । ఆగస్టు । 2023 । పేజీలు : 8


## బాధ్యతాయుతంగా

# విధులు నిర్వర్తించాలి

రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ

విఆర్ఏలకు ఉద్యోగ నియామక ఉత్తర్వులు పంపిణీ



**ఖమ్మం, ఆగస్టు 10(మనం బ్యూరో) :** విద్యార్హతల ఆధారంగా వివిధ శాఖలకు కేటాయించిన గ్రామ రెవెన్యూ సహాయకులు (విఆర్ఏ) పేదలకు న్యాయం జరిగేలా బాధ్యతాయుతంగా విధులను నిర్వర్తించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో 496 మంది విఆర్ఏలకు వివిధ శాఖల యందు ప్రభుత్వ ఉద్యోగులుగా నియామక ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నిన్నటి వరకు జిల్లాలోని గ్రామాలలో గ్రామ రెవెన్యూ సహాయకులు (విఆర్ఏ) గా విధులు నిర్వహించిన 496 మంది విఆర్ఏ లను ప్రభుత్వ ఉత్తర్వు నెంబర్ 81 ద్వారా వారి విద్యార్హతల ఆధారంగా వివిధ శాఖల్లో జూనియర్ అసిస్టెంట్, వార్డ్ ఆఫీసర్, రికార్డు అసిస్టెంట్ ఆఫీసు సబార్డినేట్, హెల్పర్



లుగా ప్రభుత్వం నియమిస్తూ చారిత్మాత్మక నిర్ణయాన్ని తీసుకుందని, దీనితో 2లో..



# తుపాకి రాముడు మాటలు నమ్మి మోసపోవద్దు

భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరికలు

పేద ప్రజల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి లేని ప్రభుత్వం

నోటీఫికేషన్ల పేరుతో విద్యార్థులను మోసం చేస్తున్న ప్రభుత్వం

కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2 లో

# తుపాకి రాముడు మాటలు నమ్మి మోసపోవద్దు

**భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరికలు**

**పేద ప్రజల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి లేని ప్రభుత్వం**

**నోటీఫికేషన్ల పేరుతో విద్యార్థులను మోసం చేస్తున్న ప్రభుత్వం**

**కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి**





**మణుగూరు, ఆగష్టు 10 (మనం న్యూస్) :** పినపాక నియోజకవర్గం మండల కేంద్రమైన మణుగూరు కు కాంగ్రెస్ పార్టీలో చేరిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ప్రచార కో ఛైర్మన్ పదవి పొందినాక మొదటిసారిగా నియోజకవర్గం కు విచ్చేస్తున్నందున నియోజకవర్గ ప్రజలందరూ ఘన స్వాగతం పలికారు తొలిత సోగ్గాడం గ్రామం నందు సమ్మక్క సారక్క గుడి పూజ చేసి భారీ బైక్ ర్యాలీతో సురక్ష బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు తిరిగి హనుమాన్ ఫంక్షన్ హాల్ నందు సమావేశంలో పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ విధానాల పట్ల ఆకర్షితులై వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరడం జరుగుతుందని పినపాక మాజీ శాసన సభ్యులు కాంగ్రెస్ నాయకులు పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గస్థాయి సమావేశం పర్యటనలో భాగంగా ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ ప్రచార కో చైర్మన్ ఎన్నికల కమిటీ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలవమాల వేశారు. . అనంతరం హనుమాన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయపతాకం ఎగురవేస్తుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఉందన్నారు. ఎమ్మెల్యేలను ఎవరు నమ్మడం లేదని తెలిపారు. పేద ప్రజల సంక్షేమం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదన్నారు. ఉచితంగా బియ్యాన్ని పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. నిరుద్యోగులకు రూ. మూడు వేలు నిరుద్యోగభృతి ఇస్తారన్నా ప్రభుత్వం నేటికి ఇవ్వకపోవడం విదురమన్నారు. గ్రూప్ వన్ గ్రూప్ టూ గ్రూప్ ఫోర్ నోటీఫికేషన్లను విడుదల చేసిన ప్రభుత్వం లీకేజీ పేరుతో విద్యార్థులను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి సంక్షేమ పాలన దిశగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు పోదెం వీరయ్య, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ, అమరజీవి వైఆర్కే సతీమణి మృతి

## నివాళులు అర్పించిన తమ్మినేని, పువ్వాడ నాగేశ్వరరావు

**ఖమ్మం, ఆగస్టు 10(మనం న్యూస్) :** గురువారం తెల్లవారుజామున మాజీ రాజ్యసభ సభ్యులు, అమరజీవి డాక్టర్ యలమంచిలి రాధాకృష్ణమూర్తి సతీమణి సరళాదేవి (94) తుది శ్వాస విడిచారు. ఖమ్మం నగరంలోని జహీర్పురలో గల వారి స్వగృహంలో ఆమె భౌతికాయాన్ని సిపిఎం రాష్ట్ర, జిల్లా నాయకత్వం సందర్శించి ఘనంగా నివాళలర్పించారు. సరళాదేవి భౌతికాయంపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సిపిఎం పార్టీ జెండాను కప్పి నివాళులు అర్పించారు.





**తమ్మినేని వీరభద్రం నివాళులు**

సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రయం యలమంచిలి సరళాదేవి పార్థివ దేహానికి ఖమ్మం కాలువ ఒడ్డులోని వైకుంఠ ధామం వద్ద పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఆమె కుమారులైన డాక్టర్ రవీంద్రనాథ్, రామకోటేశ్వర్రావులకు సానుభూతి తెలియజేశారు. డాక్టర్ వై ఆర్ కే కుటుంబం పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేసిందని, వై ఆర్ కె అనేక ఉద్యమ పోరాటాలలో తిరుగుతున్న సమయంలో సరళాదేవి ఎంతో సహకరించేవారని పేర్కొన్నారు. రాధాకృష్ణమూర్తిని పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపించినప్పటికీ ఆమె ధైర్యం కోల్పోలేదని, వారి కుటుంబం పార్టీకి ఎంతో అండదండగా కొనసాగిందని ఈ సందర్భంగా తమ్మినేని అన్నారు. సరళ దేవికి విప్లవ జోహార్లు అర్పించారు. భౌతిక దేహానికి నివాళులు అర్పించిన వారిలో సిపిఎం రాష్ట్ర నాయకులు పి.సోమయ్య, పొన్నం వెంకటేశ్వరరావు, ఎర్ర శ్రీకాంత్, వై.విక్రమ్, బుగ్గవీటి సరళ, భూక్య వీరభద్రం, మాదినేని రమేష్, ఎర్ర శ్రీనివాసరావు, ఎం సుబ్బారావు, బండారు రమేష్, ఆర్ప్రకాష్, మాచర్ల భారతి, బండి పద్మ, బాగం అజిత, అఫ్రోజ్ సమీనా, వజినేపల్లి కనకలక్ష్మి, షేక్ బషీరుద్దీన్, బండారు యాకయ్య, భూక్య శ్రీనివాసరావు, ఎం.ఏ. జబ్బార్, ఎస్.కె. మీరా, వజినేపల్లి శ్రీనివాసరావు, ఎర్ర గోపి, ఎల్లంపల్లి వెంకట్రావు, మాచర్ల గోపాల్, ఎస్.కె.సైదులు, బండారు వీరబాబు, ఎస్.కె. హిమామ్, ఎస్.కె.బాబు, వేల్పుల నాగేశ్వరరావు, పాశం సత్యనారాయణ, ఎర్ర మల్లిఖార్జున్, పగడాల మోహన్రావు, పోతురాజు జార్జి, గబ్బెటి పుల్లయ్య, గణపనేని బడేమియా చౌదరి, గడపనేని పున్నయ్య, సోమనబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**నివాళులు అర్పించిన ప్రముఖులు:**

సరళాదేవికి నివాళలు అర్పించిన వారిలో సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వరరావు, ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, గ్రంథాలయ మాజీ చైర్మన్ ఎం.డి.ఖమర్, నగరంలోని ప్రముఖ డాక్టర్లు, వ్యాపారవేత్తలు వున్నారు.

# బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

(మొదటి పేజీ తరువాయి)

విఆర్ఏ ల గౌరవం పెరగడంతోపాటు, ప్రభుత్వం ఉద్యోగులకు కల్పించే అన్ని ఫలాల లబ్ది చేకూరుతుందని అన్నారు. నిన్నటి వరకు 11000 రూపాయల వేతనం పొందిన విఆర్ఏ లు ఇకపై ప్రభుత్వ ఉద్యోగులుగా వారి పోస్టు ప్రకారం పిఆర్సి పే స్కేల్ ఆధారంగా వేతనం పొందనున్నారన్నారు. ప్రభుత్వ శాఖల్లో నియమితులైన వారు తమ సర్వీసు పదిమందికి ఉపయోగపడేలా, న్యాయాన్ని సహాయ సహకారాలను అందించి ప్రజల మన్నలను పొందాలని, భవిష్యత్తులో పదోన్నతులు పొంది అభివృద్ధిని సాదించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, జిల్లాలో 610 మంది విఆర్ఏ లు ఉండగా, ఇందులో 61 సంవత్సరాల లోపు ఉన్న 496 మందికి ఇప్పుడు వివిధ శాఖలకు కేటాయించడం జరుగుతుందని, 61 సంవత్సరాలు పూర్తిచేసుకున్న114 మంది వీఆర్ఏ ల కొరకు కారుణ్య నియామకాలు, వారి డిపెండెంట్లకు త్వరలోనే ఇస్తామన్నారు. రాష్ట్రంలో 11 వేల రూపాయల వేతనం పొందిన 20500 మంది విఆర్ఏ లు ఇకపై పిఆర్సి ప్రకారం వేతనాలు పొందుతారని తెలిపారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, గ్రామాల్లో విఆర్ఓల అందించిన సేవలు, వారి శ్రమ విలువకట్టలేనిదని అన్నారు. సుదీర్ఘ కాలం పే స్కెళ్ళు, ఉద్యోగ భద్రత, విద్యార్హతల ప్రకారం ప్రమోషన్స్ కావాలని ఆందోళనలు చేశారని అన్నారు. గ్రామాల్లో ఏ కార్యక్రమం అయిన ప్రభుత్వానికి కళ్లు, చెవుల్లా పనిచేసి, కార్యక్రమాలు విజయవంతం చేశారని అన్నారు. కార్యక్రమంలో జెడ్పి ఛైర్మన్ లింగాల కమలరాజ్ మాట్లాడుతూ, పరిపాలన, సంక్షేమం లో సమూలమైన మార్పులు తెచ్చారన్నారు. తెలంగాణ బిడ్డలకు ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. గతంలో 4-5 గ్రామాలకు ఒక కార్యదర్శి ఉండేవారని, తెలంగాణ వచ్చాక ప్రతి పంచాయితీకి కార్యదర్శిని నియమించారన్నారు. తెలంగాణ అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులది గొప్ప పాత్ర అని ఛైర్మన్ తెలిపారు.

కార్యక్రమంలో వివిధ శాఖల్లో నియమితులైన విఆర్ఏ లకు నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా పంచాయితి కార్యదర్శులుగా 4 సంవత్సరాల సర్వీసు కాలం పూర్తిచేసుకున్న వారికి క్రమబద్ధీకరణ ఉత్తర్వులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్, అడిషనల్ కలెక్టర్లు అభిలాష అభినవ్, డి. మధుసూదన్ నాయక్, ఇర్రిగేషన్ సిఇ శంకర్ నాయక్, జెడ్పి సిఇఓ అప్పారావు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం నుండే పోటీ చేస్తా..

**(మొదటి పేజీ తరువాయి)** వనమా తెలిపారు.

**వనమాకు భారీ స్వాగతం...**

తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టులో స్టే లభించడంతో వనమా వెంకటేశ్వరరావు కొత్తగూడెం ఎమ్మెల్యేగా గురువారం తొలిసారిగా కొత్తగూడెం విచ్చేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గ సరిహద్దు నాయకుల గూడెం దగ్గర నుండి వేలాదిమంది కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు వనమాకు అపూర్వ స్వాగతం పలికారు. కొత్తగూడెం నియోజకవర్గ సరిహద్దు దగ్గర నుండి, వేలాది మోటార్ సైకిల్ ర్యాలీతో కార్యకర్తలు వనమాకు ఎదురేగి, వనమాను ఓపెన్ టాప్ జీపులో ఊరేగిస్తూ స్వాగతించారు. దాదాపు 200 మంది కళాకారులు, సంప్రదాయ నృత్య ప్రదర్శనలతో, సుమారు 30 కిలోమీటర్ల పాటు, భారీ ర్యాలీ నిర్వహించారు. సుప్రీం కోర్టు స్టేతో, బి ఆర్ ఎస్ కార్యకర్తలు, బి ఆర్ ఎస్ ప్రజా ప్రతినిధులు, అభిమానులు ఉత్సాహంగా వనమాకు స్వాగతం పలికారు. భారీ ర్యాలీ సందర్భంగా పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో క్రేన్ సహాయంతో భారీ గజమాలతో కార్యకర్తలు ఎమ్మెల్యే వనమాను సత్కరించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, డీసీఎంఎస్ వైస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ భూక్యా రాంబాబు, జడ్పిటిసి బరపటి వాసు ,చుంచుపల్లి ఎంపీపీ బాదవత్ శాంతి, సుజాతనగర్ ఎంపీపీ భూక్య విజయలక్ష్మి, పాల్వంచ ఎంపీపీ మడవి సరస్వతి, లక్ష్మీదేవి పల్లి ఎంపీపీ భూక్యాసోన, ఆత్మ కమిటీ డైరెక్టర్ భక్తుల వీరయ్య, సొసైటీ ఛైర్మన్ మండే వీర హనుమంతరావు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ దామోదర్ యాదవ్, సొసైటీ వైస్ ఛైర్మన్ కూచిపూడి జగన్, సుజాతనగర్ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు పెద్ద మల్ల ప్రసాద్, చుచుపల్లి రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు కరుణాకర్, బిఆర్ఎస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు రాజు గౌడ్ మండల అధ్యక్షుడు ఉమర్, లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు,పాల్వంచ మండల అధ్యక్షులు శ్రీరామ్మూర్తి, ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షురాలు కొల్లు పద్మ, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు బలరాం నాయక్, పెద్దమగుడి ఛైర్మన్ మహిపతి రామలింగం, శివాలయం గుడి ఛైర్మన్ శ్యాం ప్రసాద్ రెడ్డి, కొత్తగూడెం మున్సిపల్ కౌన్సిలర్లు , ఎంపీటీసీలు, సర్పంచులు, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామర్ల నియామకం



**ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగష్టు 10(మనం న్యూస్) :** నగరంలోని యూనివర్సిటీ పీజీ, వ్యాయామ కళాశాలల జాతీయ సేవ సర్వీస్ (ఎన్ఎస్ఎస్) ప్రోగ్రామర్లుగా ఆయా కళాశాలల అధ్యాపకులు గాదె రమ, పేరెల్లి కోటి లను నియమిస్తూ విశ్వ విద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు గురువారం స్థానిక కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చేకూరి రవికుమార్ నియామక పత్రాలను వారికి అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి అధ్యాపకులు సిబ్బంది కృషి చేయాలన్నారు. దీనిలో భాగంగా ఉన్న కోర్సులకు అదనంగా కొత్త కోర్సులు బోటని, మాథ్స్ తదితర కోర్సుల ఏర్పాటుకు విశ్వవిద్యాలయం అధికారులకు విన్నవించినట్లు పేర్కొన్నారు. అందుకు ఉపకులపతి ప్రొఫెసర్ తాటికొండ రమేష్ సానుకూలంగా స్పందించినట్లు ఆయన వెల్లడించారు. విద్యార్థినుల కు వసతి గృహం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన రమ, కోటిలను అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది సందర్భంగా అభినందించారు.

# మొక్కల పరిరక్షణ అందరి బాధ్యత

## ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్




**ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగష్టు 10(మనం న్యూస్) :** మొక్కలు నాటటంతో పాటు వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చేకూరి రవికుమార్ అన్నారు. స్థానిక యూనివర్సిటీ పీజీ, వ్యాయామ కళాశాల ఆవరణలో గురువారం జరిగిన మేరా మాటి మేరా దేశ్ లో భాగంగా మొక్కలు ల్ నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్య నివారణ, వాతావరణ పరిరక్షణకు మొక్కలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా మొక్కలు పరీరక్షిస్తామంటూ వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పేరెల్లి కోటి గారు మహిళా విభాగం ప్రోగ్రాం ఆఫీసర్ గాదె రమ, అధ్యాపకులు పులి మధు, పాముల శ్రీనివాస్, విద్యార్థులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం, ఆగష్టు 10(మనం న్యూస్):** కొ రా ్స ం వ ్ ం చి మండలం, జీళ్లచెరువు గ్రామానికి చెందిన, పెంట్రా వెంకన్నను, నే ల కొ ం డ ప ల్లి మండలం, నాచేపల్లి కి చెందిన గుత్తికొండ సాగర్‌ను కిమ్స్ హాస్పిటల్‌లో టిపిసిసి అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాసరెడ్డి గురువారం పరామర్శించారు. సంబంధిత వైద్యులతో మాట్లాడి, వారి బాగోగులు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమములో వారి కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెంట్రా అంజయ్య, అజయ్, గుమ్మడెల్లి నరేష్, రమేష్, మద్ది గంగిరెడ్డి, ఉమా మహేశ్వర గుప్త, మంగు నాయక్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గృహలక్ష్మి పథకం దరకాస్తును పొడిగించాలి : టిడిపి

**ఖమ్మం, ఆగష్టు 10(మనం న్యూస్) :** గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి గడువు పెంచాలని టిడిపి ఖమ్మం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి గుత్తా సీతయ్య, రాష్ట్ర కార్యదర్శి నాగండ్ల మురళి, ఖమ్మం నగర కోఆర్డినేటర్ వడ్డేం విజయ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గృహలక్ష్మి పథకానికి షరతులతో కూడిన నిబంధనలు పెట్టటం సరికాదని, ప్లాట్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు పెట్టమనటం, కుల ధృవీకరణ , ఇన్కమ్ ,లాంటివి ఒక్కటి మూడురోజులు సరిపోదని ఇదంతా దూరపు ప్రాంతాలలో కూలి పనులకు పోయినవారు, చదువు రాని వారు కొన్ని పత్రాలను మీ సేవ ద్వారా తీసుకోవలసి వుంటుందని, పేదప్రజలు ఒకే సారి కార్యాలయాల దగ్గరికి భారీగా వచ్చే అవకాశం వుందని, అందుకే గడువు పెంచాలని కోరారు. పేదలందరికీ పథకాన్ని వర్తింప చేయాలన్నారు.

# ఎస్టి విభాగానికి ఆదివాసి పేరు హేయమైన చర్య

## -- దిద్దుబాటు చర్యలు చేపట్టకపోతే ఉద్యమ బాట

## --ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా కార్యదర్శి వట్టం నాగేశ్వరరావు



**కారేపల్లి, ఆగస్ట్10 (మనం న్యూస్):** కాంగ్రెస్ ఎస్టి విభాగానికి ఆదివాసి అని పేరు పెట్టి లంబాడా ప్రజలను నియమించడం హేయమైన చర్యని ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వట్టం నాగేశ్వరరావు అన్నారు. గురువారం కారేపల్లి మండల కేంద్రంలోని ఆ సంఘం పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ తాత్కాలిక ప్రాతిపదికన ఎస్టీ జాబితాలో చేరి నేటికీ నిజమైన ఆదివాసీలకు అందాల్సిన ఫలాలు దోచుకుంటున్న లంబాడాలను ఆదివాసి చైర్మన్లుగా సంబోధించడం ఆక్షేపణీయమన్నారు. కాంగ్రెసులో ఉన్న ఆదివాసీ నాయకులను ఆ సంఘానికి చైర్మన్ గా నియమించాలని లేనిపక్షంలో ఆదివాసి అనే పదాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. 1976లో కాంగ్రెస్ చేసిన చర్యతో నేటికీ ఆదివాసీలు అభివృద్ధికి నోచుకోలేదని ఇప్పుడు ఆదివాసీలు అంటే లంబాడాలు అనే విధంగా భవిష్యత్తు సమాజానికి పరిచయం చేయాలని ఎత్తుగడలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు చేపడుతుందని ఆరోపించారు. ఆదివాసి అంటే ఒక తెగ అని, ప్రత్యేకమైన సంస్కృతి, సంప్రదాయం, వస్త్రధారణ, శరీరాకృతి, భాష సొంతమన్నారు. ఐక్యరాజ్యసమితి ఆదివాసీలు అడవి బిడ్డలని గుర్తించి బాహ్య సమాజంతో కలవలేరని వారికి ప్రత్యేకమైన విధానాలు ఉన్నాయని పేర్కొంది అన్నారు. అటువంటి ఆదివాసి పేరును కాంగ్రెస్ రాజకీయం కోసం వాడుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. రాష్ట్ర నాయకత్వం వీటిపై స్పందించి దిద్దుబాటు చర్యలు చేసుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ తమ స్వార్థపూరిత రాజకీయాల కోసం ఇలా ఆదివాసీల మనోభావాలను కించపరిచే విధంగా చర్యలు చేపడితే సహించబోమన్నారు. ఇలాంటి విధానాలతోనే పదేళ్లుగా అధికారం కోల్పోయిందని రాబోయే కాలం సైతం ప్రభుత్వం ఏర్పాటు అనేది కలగానే మిగిలిపోతుంది అన్నారు. ప్రశాంతంగా ఉన్న ఏజెన్సీ గ్రామాలు కాంగ్రెస్ తీసుకున్న చర్యతో భగ్గుమంటున్నాయని, జాతీయ, రాష్ట్ర నాయకత్వం తక్షణమే స్పందించకపోతే దశల వారి ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు పూనెం శివరాం, ప్రధాన కార్యదర్శి కల్తీ రాంప్రసాద్, నాయకులు చీమల శ్రీనివాస్, ఈసం భాస్కర్, జబ్బ శివకుమార్, అలెం రాజేష్, ఈసం అన్వేష్ సనప సీత రాములు తదితరులు పాల్గొన్నారు.



# సిఏ పరీక్షా ఫలితాల్లో విజయం సాధించిన 'హార్వెస్ట్' విద్యార్థిని

**ఖమ్మం, ఆగష్టు 10(మనం న్యూస్) :** 2023 జూన్‌లో దేశవ్యాప్తంగా నిర్వహించిన చార్టెడ్ ఎకౌంటెంట్ అర్హత పరీక్షా ఫలితాల్లో తమ విద్యార్థిని తన మొదటి ప్రయత్నంలోనే విజయం సాధించినట్లు హార్వెస్ట్ గ్రూపు ఆఫ్ విద్యాసంస్థల యాజమాన్యం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 12వ తరగతి, ఇంటర్, ద్వితీయ సంవత్సరం చదివిన విద్యార్థులు ప్రతిష్టాత్మకంగా జరిగే దేశ వ్యాప్త పరీక్షకు హాజరవుతారని, అర్థశాస్త్రానికి సంబంధించిన చదివిన బాల, బాలికలు సంబంధిత పరీక్ష రాస్తారని వారు వివరించారు. తమ కళాశాలలో 12వ తరగతి పూర్తి చేసిన విద్యార్థి నైనా బహటి తన తొలి ప్రయత్నంలోనే సిఏ ఫౌండేషన్‌కు అర్హత సాధించడం అభినందనీయమన్నారు. గురువారం హార్వెస్ట్ గ్రూఫ్ ఆఫ్ విద్యాసంస్థల కరెస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపాల్ ఆర్. పార్వతిరెడ్డి విద్యార్థినిని అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అభిలాషించారు. అలాగే నైనా బహటికి శిక్షణ ఇచ్చిన అధ్యాపకులను అభినందించారు.

# దరఖాస్తుదారులు అధైర్య పడవద్దు

## బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు గోనెల నాని



**బూర్గంపహాడ్, ఆగస్టు 10 (మనంన్యూస్):** గృహలక్ష్మి పథకాన్ని దరఖాస్తు చేసుకునేవారు అధైర్యపడొద్దని బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు గోనెల నాని గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూర్గంపహాడ్. మండలంలో తహసీల్దార్ అందుబాటులో లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు. సకాలంలో సర్టిఫికెట్లు ఇవ్వకపోతే తమకు లబ్ది చేకూరు తుందో లేదోనని అనుమానం వద్దని, అందు బాటులో ఉన్న ధ్రువీకరణలతో దరఖాస్తు చేస్తే సరిపోతుందని తెలిపారు. విచారణ సమయం నాటికి నిర్దేశిత సర్టిఫికెట్లు పొందితె చాలని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియని దరఖాస్తుల విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రకటించినట్లు తెలిపారు. అర్హులైన ప్రజలందరికీ న్యాయం జరుగుతుందన్నారు. గడువు అంటూ ఏమీ లేదని, ఇదొక నిరంత ప్రక్రియ అని టిఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడు మాట తప్పదు అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# మా రోడ్డును పట్టించుకునేదెవ్వరు...?

**బూర్గంపహాడ్, ఆగస్టు 10 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని తాళ్ల గోమ్మూరు గ్రామ పంచాయతీ, సారపాక సరిహద్దులో తాళగువుమ్మూరు ఆరో వార్డులో గల రోడ్డులో నిండుగా నీరు నిలిచి రోడ్లు చెరువులా తలపిస్తుంటే ఎవరూ పట్టించుకోవడం లేదని బిజెపి ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కేసగాని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. రోడ్డుకు తాత్కలిక మరమ్మతులు గాని సి సి రోడ్డు గానీ వేయించేది లేదా అని ప్రశ్నించారు.

కొంతమంది నాయకులను తాము అడిగిన రోజు వెంటనే గ్రావెల్ పోపిస్తాముఅన్నారని, ఇంత వరకు గ్రావెల్ కాని, చిప్స్ కాని రాలేదని తెలిపారు. తాళ్ల గోవుమ్మూరు సర్పంచ్ పరిశీలించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరారు.



# పల్లెనిద్రలో రాంమ్మూర్తి నాయక్



**కారేపల్లి రూరల్, ఆగస్ట్10 (మనం న్యూస్) :**ఏఐసిసి పిలుపుమేరకు, టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి, మాజీ కేంద్రమంత్రి రేణుకా చౌదరి, ఆదేశాల మేరకు బుధవారం రాత్రి వైరా కాంగ్రెస్ నాయకులు దారావత్ రాంమ్మూర్తి నాయక్ కారేపల్లి మండల పరిధిలోని సీతారాంపురం ఉమ్మడి పంచాయతీలోని మడంపల్లి గ్రామంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. కేక్ కట్ చేసి గిరిజనులకు ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు, వారితో కలిసి సాంప్రదాయ నృత్యాలు చేశారు. అనంతరం రామ్మూర్తి నాయక్ మాట్లాడుతూ జల్, జంగిల్, జమీన్ అనే నినాదంతో గిరిజనుల కొరకు గిరిజన పక్షాన అనేక ఉద్యమాలు చేసిన ఉద్యమకారుడు సాయుధ పోరాట వీరుడు కొమరం భీమ్ ఆశయాల దిశగా గిరిజనులు ముందుకు నడవాలి అన్నారు. 2005 అటవీ హక్కుల చట్టం తీసుకొని వచ్చి గిరిజనులందరికి పోడు భూములపై హక్కులు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. నేడు హరితహారాల పేరుతో వ్యవసాయం చేసుకుంటున్న పోడు భూములను లాక్కునేందుకు కేసీఆర్ ప్రభుత్వం కుట్రలో భాగంగానే నామమాత్రంగా పోడు పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టిందన్నారు. వాస్తవంగా సాగు చేసుకుంటున్న పోడు భూములకు కేసీఆర్ ప్రభుత్వం ఇటీవల పంపిణీ చేసిన పట్టాలకు అసలు పొంతనలేదని, నామమాత్రంగా పట్టాలు పంపిణీ చేసి చేతులు దులుపుకున్నారన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రజలందరి సమస్యలను తీర్చనుందన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల ,ఈసం రాములు, ఎంపీటీసీ భూక్యా పార్వతి, మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, గుండ్ల జగన్నాథం, మాజీ సర్పంచ్ ధారావత్ బద్రు నాయక్, పులసం భద్రం, సింగరేణి మండల మహిళా అధ్యక్షురాలు ఈశాల ఛాయాదేవి, బుగ్గా సురేందర్, మోకాళ్ళ బక్కయ్య, కోటయ్య, నరసింహారావు, కోటేశ్వరరావు, కాంగ్రెస్ మాజీ సర్పంచ్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, స్థానిక గ్రామ దొర, పటేల్ , మహిళలు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన తహశీల్దార్ ముజావుద్దీన్



**దమ్మపేట, ఆగష్టు 10(మనం న్యూస్) :** దమ్మపేట తహశీల్దార్ ఎండీ. ముజాయిద్ గురువారం అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ను వారి నివాసమైన దమ్మపేట(మండలం), తాటి సుబ్బన్నగూడెంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మండలంలో ఉన్న పలు విషయాల పై చర్చించారు..ఈ కార్యక్రమంలో దమ్మపేట జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు మరియు తదితరులు ఉన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన సీఎల్పీనేత భట్టి



**మధిర, ఆగస్ట్ 10(మనం న్యూస్):** మధిర మండలం మటూరు పేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మందడపు రమేష్ కృష్ణవేణిల కుమార్తె దర్శిత ఓణీల ఫంక్షన్ కు మరియు వారి కుమారుడు ఉపేంద్ర పంచల వేడుకకు హాజరై చిన్నారులను తెలంగాణ రాష్ట్ర సీఎల్పీ లీడర్ మరియు మధిర శాసనసభ్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, వైరా నియోజకవర్గ నాయకులు బాలాజీ నాయక్ ,మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం కృష్ణారెడ్డి,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్, సైదల్లిపురం సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు, మండల నాయకులు నిడమానూరి వంశీ, సత్యనారాయణ, రెంటపల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొని చిన్నారులను దీవించినారు.

# రామాలయ భూముల ఆక్రమణ తొలగిస్తాం:

## ఎండోమెంట్ అధికారులు





**మధిర,ఆగస్ట్10(మనం న్యూస్):**మధిర మున్సిపాలిటీ పరిధిలో 2.17 కుంటలుగా ఉన్న రామాలయ భూమి గత కొన్ని సంవత్సరాలుగా ఆక్రమణలకు గురి అవుతు ఉన్నది. గతంలో ఎన్ని విజ్ఞప్తులు చేసినా సరిగా స్పందించకపోవడంతో రామాలయ భూముల ఆక్రమణలు ఆగలేదు. గత వారం రోజుల క్రితం రామాలయం భూమిలో రోడ్డు నిర్మిస్తున్న స్థలాన్ని ఎండోమెంట్ అధికారులు పరిశీలించారు. రామాలయ చైర్మన్ పల్లపోతు ప్రసాదరావు, స్థానిక ప్రజల ఫిర్యాదుల మేరకు స్పందించి రామాలయం భూమి లో వేస్తున్న రోడ్ ను సైతం ఆపి సర్వే కి ఆదేశించారు. దీనితో నేడు ఎండోమెంట్ అధికారుల సమక్షంలో రామాలయ భూమి సర్వే కోసం ఉన్నతాధికారులు పరిశీలించారు. అక్రమంగా గుర్తైన భూముల్లో ఎటువంటి నిర్మాణాలు నిర్మించిన వారికి నోటీసులు జారీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకొని తొలగిస్తామని ఎండోమెంట్ ఉన్నత అధికారులు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ పరిశీలనలో ఎండోమెంట్ జిల్లా ఇన్స్పెక్టర్ సమత, ఈవో రామకోటేశ్వరరావు, నాగరాజు, సందీప్, రామాలయం చైర్మన్ పల్లపోతు ప్రసాదరావు, శివాలయం చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు, రామాలయం కమిటీ సభ్యులు పంతంగి శేషగిరి, మామిళ్ళపల్లి సతీష్, చలువాది కృష్ణమూర్తి, రామాలయం అయ్యగారు నారాయణ పాల్గొన్నారు.

# రాగిజావ పంపిణీ



**ఎర్రుపాలెం, ఆగస్ట్ 10(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో రాగి జావా విద్యార్థులందరికీ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. దీనిలోభాగంగా గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎర్రుపాలెం నందు విద్యార్థిని విద్యార్థులకు సర్పంచి మొగిలి అప్పారావు చేతుల మీదగా రాగి జావా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాగి జావా విద్యార్థులు తాగటం వల్ల ఎన్నో అనారోగ్య కారణాల నుంచి విద్యార్థులను రక్షిస్తుందని, తద్వారా పౌష్టికాహారం లభించడం వల్ల విద్యార్థులు చురుగ్గా చదువుతారని.ఇటువంటి ప్రతిష్టాత్మకమైన మంచి కార్యక్రమము చేపట్టిన ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి మురళి మోహన్ రావు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పోస్టల్ సిబ్బందిచే హర్ ఘర్ తిరంగా ర్యాలీ

## పోస్టర్ ఉద్యోగుల ర్యాలీ



**మధిర,ఆగస్ట్10(మనం న్యూస్)**:భారత అమృత మహోత్సవాలలో భాగంగా ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజల్లో జాతీయ భావాలను కల్పించడానికి మధిర పోస్టల్ సిబ్బందిచే గురువారం హర్ ఘర్ తిరంగా ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని మధిర పోస్టల్ ఇన్స్పెక్టర్ వేము బాజీ బాబు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ర్యాలీ అగ్ర బాగాన తనే ఉండి మధిర పురవీధుల గుండా ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని వైయస్సార్ చౌరస్తా,ఎన్టీఆర్ మార్గ్, అంబేద్కర్ సెంటర్ మెయిన్ రోడ్ల మీదగా నిర్వహించారు. అంబేద్కర్ స్టాట్యూ దగ్గర భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పోస్టల్ ఇన్స్పెక్టర్ మేము బాజీ బాబు మాట్లాడుతూ ఎందరో మహానుభావులు స్వాతంత్ర సమరయోధుల కృషి ఫలితంగా మనకు స్వేచ్ఛా వాయువులు లభించాయని వారి స్ఫూర్తితో భారత పౌరులు దేశాన్ని ముందుకు నడిపించాలని ఆయన కోరారు. నేటి తరానికి జాతి భావాలు మేల్కొల్పటానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మధిర పోస్టల్ సిబ్బందితోపాటు పౌరులు పాల్గొన్నారు.

# నేడు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు లంజపల్లి కనకయ్య విగ్రహావిష్కరణ



**తిరుమలాయపాలెం, ఆగస్టు 10 (మనం న్యూస్):** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ జెడ్పిటిసి సభ్యుడు లంజపల్లి కనకయ్య మొదటి వర్ధంతి సందర్భంగా శుక్రవారం విగ్రహావిష్కరణ జరుగుతుందని కనకయ్య కుమారుడు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లంజపల్లి శ్రీనివాస్ తెలిపారు. మండల పరిధిలోని జూపెడ గ్రామానికి చెందిన లంజపల్లి కనకయ్య తను నమ్మిన కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొని మండలంలో పార్టీ ఎదుగుదలకు ఆయన ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన సేవలకు గుర్తుగా జూపెడ గ్రామంలోని తన నివాసం వద్ద శుక్రవారం విగ్రహావిష్కరణ జరుగుతుందని అని తెలియజేశారు. ప్రతి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.

## బోధకాలు నివారణ మందులు పంపిణీ



**తిరుమలాయపాలెం, ఆగస్టు 10 (మనం న్యూస్):** తిరుమలాయ పాలెం లోని కస్తూరిబాయ్ హై స్కూల్ నందు విద్యార్థులకు బోదకాలు నివారణ మాత్రలు పంపిణీ కార్యక్రమంకు ముఖ్య ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హాజరైన విద్యార్థులకు బోదకాలు నివారణ మాత్రల ఉపయోగాలు గురించి వివరంచారు. ఈ కార్యక్రమం ఆగస్టు 26వ తేదీ వరకు ఉంటుందని, వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు ఐకెపి సిబ్బంది బృందాలుగా ఏర్పడి ఇంటింటికి తిరిగి ఈ మాత్రలను ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ మాత్రలని తప్పకుండా వేసుకోవడం వల్ల బోధకాలు వ్యాధి రాకుండా అరికట్ట గలమని వైద్యాధికారి రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పల్లె దవాఖాన వైద్యులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు కందాళ దీప్తి ఆర్థిక సాయం






**తిరుమలాయపాలెం, ఆగస్టు 10 (మనం న్యూస్) :** తిరుమలాయపాలేం మండలం సోలిపురం నునావత్ మల్సూర్ ఏనుకుంట తండా బాణోత్ బీమా,ఆగమ్మ రేకుల తండా బాణోత్ నేజీ కాకరవాయి బానోతు నెహ్రూ నాయక్, తాటికొండ లక్ష్మద్రి,గడ్డం సోమయ్య,గుండె బోయిన పెద్ద బుచ్చయ్య, పెరుగులింగయ్య, నల్లగట్టు వెంకమ్మ, సాలమ్మ, గోపమ్మ, విజయ గారి కుటుంబాలను ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కుమార్తె దీప్తి శుక్రవారం పరామర్శించారు. ఆయా కుటుంబాలకు పది వేల చొప్పున ఆర్థిక సాయం చేశారు. సోలిపురం, ఏనుకుంట తండా గ్రామాల ప్రభుత్వ పాఠశాలను, అంగన్వాడీ కేంద్రలను సందర్శించి విద్యార్థిని, విద్యార్థులకు మధ్యాహ్న భోజన సౌకర్యం కోసం కందాళ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా ప్లేట్-గ్లాస్ పంపిణీ చేశారు.

## జిల్లా కలెక్టర్‌కు ధరఖాస్తులు చేసుకోవచ్చు



**బూర్గంపహాడ్, ఆగస్టు 10 (మనం న్యూస్):** తెలంగాణా ప్రభుత్వం ఇంల్లు లేని నిరుపేదల కోసం ఖాళీ స్థలం ఉండి సొంత ఇల్లు కట్టుకోవడానికి రూ. 3 లక్షలు ఆర్థిక సహాయం అందించే గృహలక్ష్మి పథకం కోసం ధరఖాస్తు దారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బూర్గంపహాడ్ మండల టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ కంఠంలో ఉన్న పాత ఇల్లు కాని స్థలాలకు కానీ దస్తావేజు పేపర్లు ఉండవు కావున ఇంటి నంబర్ అయినా ఖాళీ స్థలం ఉన్నా సరే దరఖాస్తు చేసుకోవచ్చు అని అన్నారు. దీనికి గడువు అయిపోయిందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, దరఖాస్తుదారులు తమ ప్రజాప్రతినిధులతో మాట్లాడి జిల్లా కలెక్టర్ కు ధరఖాస్తులు పంపించవచ్చున్నారు. ఇది నిరంతర ప్రక్రియప్రతీ నియోజకవర్గానికి ప్రస్తుతం మొదటి దశలో 3 వేల ఇల్లు పూర్తి అయిన తర్వాత రెండో దశలో ఇచ్చే గృహలక్ష్మి కోసం దరఖాస్తు చేసుకోవచ్చు ఇల్లు లేని పేదలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.దశల వారీగా అర్హులైన పేదల ఇంటి నిర్మాణం కోసం గృహలక్ష్మి అమలు చేస్తారని ఆయన అన్నారు. ప్రతి పక్షాలు చేసే అసత్య ప్రచారాలు నమ్మొద్దని, పేదలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

## దళిత బందు-2 దరఖాస్తులు కార్యాలయంలో అందజేయండి : ఎంపిడిఓ



**పినపాక, ఆగస్టు 10(మనం న్యూస్) :** దళితబంధు- 2 పథకాని కిదరఖాస్తులు సమర్పించు వారు తమ దరఖాస్తులను మండల పరిషత్ కార్యాలయములో అందించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి చంద్రశేఖర్ కోరారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. దరఖాస్తుదారులు తప్పనిసరిగా ఆధార్ కార్డ్, కుల ధృవీకరణ పత్రము, ఆదాయ ధృవీకరణ పత్రము, యూనిట్ కి సంబంధించిన అనుబంధ ధృవపత్రము, ఫొటో , రేషన్ కార్డు జత చేయవలసినది కోరారు. దరఖాస్తుదారులు ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలని కోరారు

## చిన్న పిల్లల పాలిట కల్పవల్లి ఆయుష్మాన్ భారత్

### గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలకు సకాలంలో వైద్యం
### సిబ్బంది పనితీరుపై ప్రశంసలు కురిపిస్తున్న ప్రజలు



**భద్రాచలం, ఆగస్టు 10( మనం న్యూస్):** భద్రాచలం పట్టణంలోని ఏఎంసి కాలనీలో ఉన్న పల్లె దవాఖన( ఆయుష్మాన్ భారత్) చిన్నపిల్లలకు గర్భిణీ స్త్రీల పాలిట కల్పవల్లి అనే విధంగా అక్కడి వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలు గాను ప్రజలు ప్రశంసలు పొందుతున్నారు. ఈ హెల్త్ సెంటర్లో అల్లూరి సీతారామరాజు కాలనీ,ఏఎంసి, రాజుపేట, జగదీష్ కాలనీలకు చెందిన గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలకు సకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, టీకాలు సరైన సమయంలో అందించి ఆరోగ్యంగా ఉండే ందుకు దోహపడుతున్నారు. ఈ హెల్త్ సెంటర్లో ఏఎన్ఎం సుజాత, భావన, పారామెడికల్ సిబ్బంది, ఆశ వర్కర్లు ప్రతినిత్యం ప్రతి కాలనీలో ఇంటింటికి తిరిగి, ఇంటి లో ఎవరైనా గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలు కలిగిన వారు ఉన్నారా అనే సమాచారాన్ని సేకరించి, వారికి సకాలంలో అందించాల్సిన వైద్యంపై వారికి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి, నిరంతరం వారికి కావాల్సిన వైద్య సేవలను అందిస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అందుబాటులో ఉంటూ,మరొక కొంత సమయం ప్రతి కాలనీ లో ఇంటింటికి తిరిగి మలేరియా, డెంగ్యూ వ్యాధులపై సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు. వైద్య సేవలు అందిస్తూనే ఇంటింటికి తిరిగి పరిసరాలలో పారిశుధ్యం గురించి అవగాహన ఇక్కడ సిబ్బంది కల్పించడం పలువురు చేత





ప్రశంసలు దక్కించుకుంటున్నారు. తమ విధుల పట్ల మాత్రమే కాకుండా తమ వద్దకు వచ్చే ప్రజలకు దవాఖాన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారు.చుట్టూ పూల మొక్కలను పెంచుతూ ఒక అందమైన వాతావరణాన్ని కల్పిస్తున్నారు. ప్రజల పట్ల తమ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తున్న సుజాత భావన లను గర్భిణీ స్త్రీలు ,చిన్నపిల్లల తల్లిదండ్రులు ,ప్రజలు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ మా వైద్యులు , ఉన్నతాధికారుల ఆదేశాలను, సూచనలను పాటిస్తూ ప్రజలకు వైద్యం అందిస్తున్నామని తెలిపారు.

## ఆర్.ఎం.పి క్లినిక్ లను తనిఖీ చేసిన మెడికల్ ఆఫీసర్

### పరిధి దాటి వైద్యం చేయొద్దు : ప్రభుత్వ వైద్యులు రేవంత్



**ఆళ్లపల్లి, ఆగస్టు10 (మనం న్యూస్):** మండల పరిధిలోని ఆళ్లపల్లి, మర్కోడు గ్రామాల పరిధిలో ఉన్న ఆర్ఎంపి క్లినిక్ లను డిఎంహెచ్ఓ ఆదేశాల మేరకు ఆళ్లపల్లి పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ రేవంత్ గురువారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలోనీ ప్రజలకు ఆర్ఎంపి వైద్యులు పరిధి మించిన వైద్యం చేరాదని జ్వర నమూనాలని వెంటనే ప్రభుత్వ వైద్యశాల వైద్యులకు తెలియపరచాలని సూచించారు. అనంతరం సిజనల్ వ్యాధుల పట్ల ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలనీ పిచ్చి మొక్కలు పెరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా జ్వరాలు హ్యాప్తి చెందుతున్నాయని అందరూ సీజనల్ వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల వ్యాధుల దరి చేరవని వివరించారు.

## పోడు భూములు సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

### - గిరిజనలకు అ న్యాయం చేస్తే సహించం - అటవీ అధికారులు తీరు మారడం లేదు
### - ఎల్చిరెడ్డి పల్లి పోడు భూములు పంచాలి
### - పురుగుమందు తాగిన మహిళకు న్యాయం చేయాలి: బిజెపి



**పినపాక, ఆగస్టు 10(మనం న్యూస్ ) :** మండలంలోని పాతరెడ్డి పాలెం ,బీట్ లోని అటవి భూములకు ,గిరిజనలకు పట్టాలు ఇవ్వకుండా అటవి అధికారులు నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారని పినపాక బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ధూళిపూడి శివ ప్రసాద అరోపించారు. గురువారం మండలంలో ఏడూళ్ళ బయ్యారం పంచాయతీ లోని, పోతురెడ్డి పల్లి పోడు సాగుదారులతో సమవేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ,,, ఎన్నో సంవత్సరాలుగా పోడు భూమి మీద ఆధారపడి గిరిజనులు జీవనం సాగిస్తున్నారని,అన్నారు.పాతరెడ్డి పాలెం , భీట్ లోని ఎల్చిరెడ్డి పల్లి,గ్రామంలో పోడు భూములు సర్వే చేయకుండా, అటవి శాఖ అధికారులు అ భూములు చుట్టు స్ట్రెంచ్ కోట్టడం ఎంత వరకు కరెక్ట్ కాదని అన్నారు. అ భూములు చుట్టు స్ట్రెంచ్ కోట్టడం వల్లన,జీవన అధారం కోల్పాతమని భయంతో ,ఎట్టి శ్రీ లత పురుగు మందు తాగిందని,అమె పరిస్థితి విషమంగా ఉందని అన్నారు.అమె ఏమైనా అయితే అటవి శాఖ అధికారులు, ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ భూములు కోసం ,కలెక్టర్, ఐటిడిఏ పిఓ కు వినతి పత్రం అందించిన ,పలితం లేకుండా పోయందని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పోడు సాగుదారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో జిల్లా కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి భూక్య వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి ముత్యాల వెంకటేశ్వరరావు, మహిళ నాయకురాలు సోము క్రిష్ణకూమారి,జిల్లా కిసాన్ మోర్చా నాయకుడు పటేల్ వెంకట నారాయణ, గ్రామస్థులు పాల్గొన్నారు.

# చోరీలకు పాల్పడుతున్న అంతర్జిల్లా దొంగ అరెస్ట్

- ఎస్పీ డాక్టర్ వినీత్ జి
- చోరీ సొత్తు విలువ రూ.28 లక్షల 43 వేలు
- 13 కేసుల్లో జైలుకెళ్లినా వచ్చాడు
- విడుదలైన తర్వాత 20 కేసులు నమోదు



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 10 (మనం ప్రతినిధి):** పదే పదే చోరీలకు పాల్పడుతున్న దొంగను అరెస్టు చేసినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి మీడియా సమావేశంలో వెల్లడించారు. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలోవివరాలను వెల్లడించారు. బుధవారం సాయంత్రం 6 గంటలకు లక్ష్మీదేవి పల్లి ఎస్ఐ తమ సిబ్బందితో కలిసి ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, పోలీసువారిని చూసి ఒక వ్యక్తి సంచి పట్టుకుని ఆటో నుండి దిగి పారిపోతుండగా వెంబడించి అతనిని పట్టుకోవడం జరిగిందని ఎస్పీ తెలిపారు. అనంతరం అతనిని ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా తనిఖీ చేయగా అతను లక్ష్మీదేవిపల్లి మండలం అనిశెట్టిపల్లి గ్రామం , మాలగుడానికి చెందిన ఆటో డ్రైవర్ తంబల్ల నితిన్ అలియాస్ రాజు (26) అని తెలిసిందని, పట్టుకున్న అనంతరం, అతని ఇంటికి వెళ్లి సోదా చేసి చోరీ సొత్తు అయిన కొన్ని బంగారు ఆభరణాలను రికవరీ చేయడం జరిగిందని ఎస్పీ డాక్టర్ వినీత్ జి తెలిపారు.పట్టుబడ్డ నేరస్థుడు అదే పనిగా దొంగతనాలు చేస్తుంటాడని, గతంలో ఇతనిపై సిద్దిపేట , కరీంనగర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో నమోదు కాబడిన 13 కేసుల్లో జైలుకెళ్లి ఐదు నెలల క్రితం విడుదల అయ్యాడని, ఇతనిపై లక్ష్మీదేవి పల్లి పోలీస్ స్టేషన్లో సస్పెక్ట్ షీట్ నమోదు కాబడి ఉందని ఎస్పీ తెలిపారు. జైలు నుంచి విడుదలైన తర్వాత ఈ ఐదు నెలల కాలంలో తిరిగి ఇతనిపై 20 కేసులు నమోదు కాబడ్డాయని, ఇతనిపై రైల్వేలో 13 కేసులు , లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్లో 02 కేసులు , చుంచుపల్లి పోలీస్ స్టేషన్లో 03 కేసులు , సుజాతనగర్ పోలీస్ స్టేషన్లో 02 కేసులు నమోదు కాబడినట్లు తేలింది . అతను తాళం వేసి ఉన్న ఇండ్లలో , రైళ్లలో దొంగతనాలు , చైన్ స్నాచింగులకు పాల్పడుతుంటానని అంగీకరించాడని ఎస్పీ తెలిపారు.హైదరాబాద్ , వరంగల్ , ఖమ్మం , విజయవాడ రూట్లో తిరిగే రైళ్లలో రాత్రి సమయాల్లో ఎక్కి ప్రయాణికులు నిద్రించిన తరవాత వారి బ్యాగులను దొంగిలించి వాటిలో ఉన్న బంగారు , వెండి ఆభరణాలను అపహరించేవాడు. అదేవిధంగా కొత్తగూడెం పరిసర ప్రాంతాల్లో తాళం వేసి ఉన్న ఇండ్లను రెక్కీ చేసి చోరీలకు పాల్పడుతూ చోరీ సొత్తును ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలలో తాకట్టు పెట్టి విలాసవంతమైన జీవితానికి అలవాటుపడినాడని ఎస్పీ తెలిపారు. పట్టుబడిన నిందితుడు నితిన్ వద్దనుండి రైల్వే కేసుల్లోని 23.7 తులాలు విలువ సుమారుగా 14 లక్షల 22 వేలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేసులకు సంబంధించి 9.6 తులాల బంగారు ఆభరణాల విలువ సుమారుగా రూ 5లక్షల 76 వేలు , 187 తులాల వెండి ఆభరణాలు విలువ సుమారుగా రూ .1 లక్షా 40 వేలు స్వాధీనం చేసుకోవడం జరిగింది . ఇంకా తాకట్టులో ఉన్న చోరీ సొత్తు సుమారుగా 11.75 తులాల బంగారం విలువ రూ. 7లక్షల 5 వేల రికవరీ చేయాల్సి ఉన్నదని, మొత్తం చోరీ సొత్తు విలువ రూ .28 లక్షల 43 వేల రూపాయలుగా ఉందని ఎస్పీ తెలిపారు. ఇతనిని జ్యూడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టునకు తరలించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఈ కేసులో నిందితున్ని పట్టుకుని విచారించి , ఛేదించిన ఎస్సైలు ప్రవీణ్ , సుమన్ , సంతోష్ , రాజమౌళి , హెడ్ కానిస్టేబుళ్లు రమణ , రఘురామిరెడ్డి లను ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.

# సౌండ్ సిస్టాన్ని ప్రారంభించిన వేద పండితులు విజయ మారుతి శర్మ



**దమ్మపేట, ఆగష్టు 10(మనం న్యూస్) :** దమ్మపేట గ్రామంలో మల్లి మైక్ సౌండ్ సిస్టంను శ్రీ వేద పండితులు విజయ మారుతి శర్మ గురువారం ప్రారంభించారు. శ్రీ వేణుగోపాలస్వామి వారి కళ్యాణ మహోత్సవంలో భాగంగా నూతనంగా కొనుగోలు చేసిన సౌండ్ సిస్టమను ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ మారుతి శర్మ మాట్లాడుతూ మల్లి మైక్ సర్వీస్ ప్రారంభించినందుకు చాలా సంతోషంగా ఉందని ఆయన తెలియజేశారు. అలాగే వ్యాపారం దిన దిన అభివృద్ధి అవ్వాలని ఆయన ఆకాంక్షించారు. .

# కారుణ్య నియామక ఉత్తర్వులు అందించిన జియం జాన్ ఆనంద్



**ఇల్లందు, ఆగస్టు 11 (మనం న్యూస్):** ఇల్లందు ఏరియా నుండి కారుణ్య నియామకాల్లో భాగంగా గురువారం సంస్థలో విధులు నిర్వహిస్తూ మరణించిన కార్మికుడి వారసుడికి జియం కార్యాలయం లో ఏరియా జియం జాన్ ఆనంద్ ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ సింగరేణి లో ఉద్యోగం రావడం అదృష్టంగా భావించాలని, బాధ్యతగా పనిచేయాలని అలాగే భూగర్భ గనుల్లో పనిచేస్తే నైపుణ్యత పెరుగుతుందని, పనిప్రదేశంలో ఎల్లప్పుడూ రక్షణతో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని సంబంధిత అధికారులు తెలిపిన, రక్షణ సూత్రాలు నిత్యం పాటిస్తూ సంస్థ పురోగ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఉద్యోగంలో చేరిన యువత ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పనిలో నైపుణ్యాన్ని మెరుగుపరచుకొని ఉన్నతస్తానాలకు ఎదగాలన్నారు. సింగరేణి లో ఉద్యోగాలు వారసత్వంగా అందించిన తల్లిదండ్రులను మరియు కుటుంబాన్ని పోషించాలని అన్నారు. రామగుండం-2 ఏరియా భూగర్భ గని లో పనిచేయుటకు నియామక ఉత్తర్వు అందజేశామని రామగుండం ఏరియా జి.యం. కు రిపోర్ట్,చేయాలనీతెలిపారు.కార్యక్రమంలో అధికారుల సంఘం అధ్యక్షుడు పంజాల శ్రీనివాసు, డిజిఎం పర్సనల్ జి.వి.మోహన్ రావు, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, సీనియర్ అసిస్టెంట్ జి.రవి తదితరులు పాల్గొన్నారు.

# వివక్షతకు గురవుతున్న అంగన్వాడీలు ఉద్యమబాట పట్టాలి

- ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేవరకు మడమ తిప్పొద్దు
- ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్
- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 10 (మనం ప్రతినిధి):** అడుగడుగునా అన్యాయానికి గురవుతూ ఇతర శాఖలతో పోల్చుకుంటె ప్రభుత్వ వివక్షతకు గురవుతున్న అంగన్వాడీ సిబ్బంది ఉద్యమబాట పట్టి తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. అంగన్వాడీ సిబ్బందిని క్రమబద్ధీకరించాలని, పదోన్నతులు కల్పించాలని, ఇతర న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్ పిలుపులో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన శిభిరం ఏర్పాటు చేశారు. శిభిరాన్ని ప్రారంభించిన అనంతరం నరాటి మాట్లాడుతూ ఐసిడిఎస్ ఏర్పడి 48 ఏళ్ళు అవుతున్న నేటికీ గౌరవ వేతనం ఇస్తూ వెట్టి చాకిరి చేపిస్తున్నారు అని ప్రజలకు, ప్రభుత్వానికి ఏ ప్రభుత్వ ఉద్యోగి అందించని సేవలు అంగన్వాడీ సిబ్బంది అందింస్తున్నారని, ఇలాంటి సిబ్బందిపట్ల ప్రభుత్వం వివక్షత చూపుతుందన్నాని అన్నారు. రిటైర్డ్ మెంట్ బెనిఫిట్స్ , బీమా ,పెన్షన్ సదుపాయాలు ఇతర శాఖల మాదిరిగా ఇచ్చి సర్వీస్ క్రమబద్ధీకరించాలి అని ,గర్భిణీలు, చిన్నారులకోసం సన్నబియ్యం సరఫరా చేస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్లు 10 లక్షలు ,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేస్తామని, వేసవి సెలవులు, సబ్సిడీ గ్యాసును ప్రభుత్వమే సరఫరా చేస్తుందని ఇచ్చిన హామీ ఒక్క అడుగుకూడా ముందుకు పడలేదని విమర్శించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారంలో, జనాభా లెక్కల సేకరణ, ఎన్నికల విధులు అప్పగిస్తూ అందుకు తగిన విధంగా వేతనాలు, అలవెన్సులు అమలు చేయడం లేదని, ప్రభుత్వ పథకాల ప్రచారంలో సిబ్బంది పావులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. నెలల తరబడి వేతనాలకోసం, బిల్లులకోసం ఎదురు చూడాల్సిన దుస్థితి ఏర్పడుతోందని, టిఆర్ఎస్ ప్రభుత్వం గద్దెనెక్కి తొమ్మిదేండ్లు కావతున్నప్పటికీ కేంద్రాలకు స్వంత భవనాలు లేని పరిస్థితి రాష్టంలో ఉందని అన్నారు. తక్షణమే క్రమబద్ధీకరణ హామీని అమలు చేయాలనీ, ఇతర న్యాయమైన డిమాండ్లు పరిక్షరించాలని లేనిపక్షంలో ప్రభుత్వానికి కంటిమీద కునుకులేకుండా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ప్రియాంక కు వినతి పత్రం సమస్యలు తో కూడిన వినతి పత్రం అంద చేశారు ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కే జమలయ్య . వి మల్లికార్జన్ , యూనియన్ జిల్లా అధ్యక్షులు గోనే మణి , ప్రధాన కార్యదర్శి రెడ్డి అరుణ , భూక్యా లలిత, మిడ్డే మిల్ వర్కర్స్ జిల్లా కార్యాదర్శి సత్తన్న పల్లి విజలక్ష్మి , దాసం పుష్ప కోరం శ్రీలత , ఎం ఇంద్ర , నారం సునీత , పూనెం నర్సమ్మ . సరోజినీ , భారతి , నూర్జన బేగం , సుజాత , మమత, నాగలక్ష్మి , మడకం అరుణ , విద్య , రూప , సరోజిని , విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ప్రియాంకను కలిసిన సిపిఐ కౌన్సిలర్ల బృందం

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 10 (మనం ప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల ను సిపిఐ కౌన్సిలర్లు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛమిచ్చి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు కొత్తగూడెం మున్సిపల్ ప్రజా సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. కౌన్సిలర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వై. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపాలిటీలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించి ప్రతిరోజు ప్రజలకు మంచినీళ్లు అందే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అట్లాగే ఆసరా పెన్షన్లకు దరఖాస్తులు చేసుకొని వితంతువులు వృద్ధులు ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నారని అర్హులందరికీ పెన్షన్లు, రేషన్ కార్డులు, మరియు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇంటి స్థలాలు, గృహలక్ష్మి ఇండ్లు అందే విధంగా చూడాలని కోరారు. అట్లాగే కొత్తగూడెం మున్సిపాలిటీలో పిల్లలను పెద్దలను వృద్ధులను భయభ్రాంతులను గురిచేస్తూ దాడులు చేస్తూ గాయ పరుస్తున్న కోతులను కుక్కలను పూర్తిగా నిర్మూలించాలని పారిశుద్యాన్ని మెరుగుపరిచి కొత్తగూడెం పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దాలని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అందుబాటులో ఉండే విధంగా ప్రతి వార్డుకి వార్డు కార్యాలయాన్ని నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, బోయిన విజయకుమార్ ,భూక్య శ్రీనివాస్, మునిగడప పద్మజ , మాచర్ల రాజకుమారి, పి. సత్యనారాయణ చారి తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు

## బిఆర్ఎస్ పతనం భద్రాచలం నుంచి ప్రారంభం

## కాంగ్రెస్ ప్రచార కమిటీ కో- కన్వీనర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంఎల్ఏ పొదెం వీరయ్య

**భద్రాచలం, ఆగస్టు 10( మనం న్యూస్):** కాంగ్రెస్ ప్రచార కమిటీ కోకన్వీనర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య సమక్షంలో తెల్లం వెంకట్రావు అధ్యక్షతన దుమ్ముగూడెం మండలం,భద్రాచలం మండలనికి సంబంధించి బిఆర్ఎస్, సిపిఎం నుండి 1000 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయిన వారిలో ఒక జడ్పిటిసి, నలుగురు ఎంపీటీసీలు, ముగ్గురు సర్పంచులు, ముగ్గురు మాజీ సర్పంచులు, సొసైటీ డైరెక్టర్, బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన సోషల్ మీడియా మెంబర్లు, బీసీ సెల్,ఎస్సీ సెల్,ఎస్టీ సెల్,మైనార్టీ సెల్,రైతు సంఘం నాయకులు, ఆటో యూనియన్ కార్మికులు, ఎలక్ట్రిక్ యూనియన్ నాయకులు ఉన్నారు. స్టేట్ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో భద్రాచలం పూర్తిగా నష్టపోయిందని ఆయన రామాలయానికి ప్రకటించిన 100 కోట్లు, కరకట్ట నిర్మాణానికి 1000 కోట్లు ప్రకటించి ఈ ప్రాంత ప్రజలను నట్టేట ముంచాడని, ఇప్పుడు ఎన్నికలు వచ్చేసరికి కల్లబొల్లి మాటలు చెబుతూ బీసీ బంధు, మైనార్టీ బంధు, గృహలక్ష్మి పథకాల దరఖాస్తుకు రెండు మూడు రోజుల టైము మాత్రమే ఇస్తూ ప్రజలను ఉరుకులు, పరుగులు పెట్టిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ పథకాలన్ని అన్ని ఎలక్షన్ స్టంట్ లో భాగమేనన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందని,కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఇందిరమ్మ పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఇస్తుందని,ప్రతి



రైతుకు 2 లక్షల రుణమాఫీ చేస్తుందని.500 రూపాయలకే వంటగ్యాస్ ఇస్తుందని, 2 లక్షల ఉద్యోగాల నోటిఫికేషన్ పైనే తొలి సంతకమని,4000/- పింఛన్ భరోసాను కల్పిస్తామని.ఐదు హామీలను తప్పకుండా నెరవేరుస్తుందని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ ఎస్ఎస్సి అధ్యక్షులు చింతరెల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అడబాల వెంకటేశ్వరరావు గారు,బలుసు నాగ సతీష్,బోలిశెట్టి రంగారావు, తాళ్లపల్లి రమేష్ గౌడ్, బంధం శ్రీనివాస్ గౌడ్, గండేపల్లి హనుమంతరావు,సరెళ్ళ వెంకటేష్,యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతిరేల సుధీర్,దార తరుణ్ మిత్ర,రాస మల్ల రాము,దుమ్ము గూడెం మండల అధ్యక్షులు లంక శ్రీనివాస్,బైరెడ్డి సీతారామారావు,దర్శి సాంబశివరావు, శివ,రత్నం రమాకాంత్,రజినీకాంత్,ఎండి నవాబ్,బంబోతుల రాజీవ్,గాడి విజయ్,ఆకుల వెంకటరమణ,శివ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ చేసిన హోంగార్డ్ ను సన్మానించిన ఎస్పీ

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 10 (మనం ప్రతినిధి) :** భద్రాచలం యూనిట్ నందు హోంగార్డ్ గా పనిచేస్తున్న యస్ తమ్మయ్య గురువారం పదవీ విరమణ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి చేతుల మీదుగా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ పదవీవిరమణ పొందిన హోంగార్డు ఆఫీసర్స్ కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, వారుఎటువంటి సహాయం కొరకు అయిన తమని స్వయంగా సంప్రదించవచ్చని, అలాగే జిల్లాలో పనిచేసే హోంగార్డు ఆఫీసర్స్ విధి నిర్వహణలో పోలీసు అధికారులతో సమానంగా పని చేస్తున్నారని, పోలీస్ వ్యవస్థకు మంచి పేరు తీసుకొస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి(ఏఆర్) ఈ.విజయ్ బాబు,రిజర్వ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్(హోంగార్డ్స్), ఓ.సుధాకర్ రావు, హోంగారడ్స్ ఇంచార్జ్



హెడ్ కానిస్టేబుల్ యం.రావుజి,జిల్లా హోంగారడ్స్ అసోసియేన్ అధ్యక్షుడు,వి.సత్యానారాయణ, అసోసియేన్ సభ్యులు,హోం గారడ్స్ కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యూటీఎఫ్ స్వర్ణోత్సవాల వేడుకలు

**మణుగూరు, ఆగస్టు 10 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు నందు 10 ఆగస్టు 2023 గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కో ఎడ్యుకేషన్ మణుగూరు ప్రాంగణంలో టీఎస్ యుటిఎఫ్ మణుగూరు మండల అధ్యక్షులు షేక్ మీరా హుస్సేన్ అధ్యక్షతన యుటిఎఫ్ ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ పతాకాన్ని సీనియర్ నాయకులు మేరెడ్డి ఇంద్రశేణారెడ్డి ఆవిష్కరించారు. హక్కుల కోసం పోరాడుతాం – బాధ్యతల కోసం నిలబడతాం, సామాజిక స్ప ృహతో అన్ని వర్గాల హక్కుల కోసం పోరాడుతాం, నాణ్యమైన విద్య బోధన కోసం పునరంకితం అవుతాం అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ మీరా హుస్సేన్ కారం సీతారామయ్యలు మాట్లాడుతూ.. ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ గా, తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ గా గత 50 సంవత్సరాల నుంచి అధ్యయనం అధ్యాపనం,సామాజిక స్ప ృహ అనే లక్ష్యాలతో సామాజిక బాధ్యతను కలిగి ఒకపక్క ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం పాటుపడుతూ, ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యను బోధిస్తూ, ఉపాధ్యాయ వర్గం యొక్క హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఉపాధ్యాయ వర్గాన్ని అప్డేట్ చేయటం కోసం మార్గదర్శకత్వం చేస్తూ, రాబోయే కాలంలో కూడా



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పాటుపడుతుందని తెలిపారు. హక్కుల కోసం కలబడు – బాధ్యతల కోసం నిలబడు అన్నచందంగా యుటిఎఫ్ నిరంతరం పోరాడుతుంది అన్నారు. సంఘం ప్రతి సభ్యుని సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. ఫ్యామిలీ వెల్ఫేర్ పండుతో సంఘ సభ్యుల కుటుంబాలకు భరోసా కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ మీరా హుస్సేన్ కారం సీతారామయ్య ఉపాధ్యక్షులు తోట విజయలక్ష్మి, టి వెంకన్న, ట్రెజరర్ మేరెడ్డి ఇంద్రసేనారెడ్డి, పినపాక మండలం ప్రధాన కార్యదర్శి బానోతు భాస్కర్, సీనియర్ నాయకులు నిట్ట రాంబాబు, కుమారస్వామి, రత్న ప్రసాద్, కృష్ణమూర్తి, విజయలక్ష్మి స్వరూపరాని,బాయమ్మ, పూజిత,జయమ్మ, కట్ట రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# దాడి చేసిన వారి పై చర్యలు తీసుకోవాలి

**భద్రాచలం, ఆగస్టు10 (మనం న్యూస్):** ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో దాడి గురై వైద్యం చేయించుకుంటున్న చిప్పలపల్లి సతీష్ ను ఎమ్మార్పీఎస్ దళిత సంక్షేమ సంఘం బీఎస్పీ నాయకులు పరామర్శించారు. దాడి కి కల కారణాలను తెలుసుకొని సతీష్ కు మనోధైర్యాన్ని ఇచ్చారు. అనంతరం ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ కోఆర్డినేటర్ అలవాల్ రాజా పెరియర్, దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య, బహుజన సమాజ్ పార్టీ బీఎస్పీ నాయకులు కొప్పుల రాంబాబు, రమణలు మాట్లాడుతూ భద్రాచల పట్టణంలో కుర్రజులగుట్ట ప్రాంతంలో అద్దె కుంటున్న



మాదిగ కుటుంబాన్ని ఇంటి యజమాని కావాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకుడు ప్రోబలంతో రిటైర్ ఉద్యోగస్తురాలు కుటుంబంతో మహిళ అని చూడకుండా విచక్షణ రహితంగా కొట్టి బలవంతంగా దాడి చేశారు అని వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# నూతన గృహప్రవేశానికి హాజరు

**కరకగూడెం ఆగస్టు 10 (మనం న్యూస్):**కరకగూడెం మండలం వెంకటాపురం గ్రామంలో రేగా సోషల్ మీడియా వారియర్. బొబ్బల, నాగేంద్రబాబు నూతనంగా నిర్మించిన గృహప్రవేశా కార్యక్రమానికి కరకగూడెం మండలం బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల సోమయ్య,



స్థానిక వెంకటాపురం సర్పంచ్ పోలేబోయిన పాపమ్మ హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, మండల రేగా సోషల్ మీడియా -కో-కన్వీనర్ గిద్దె సాయికిరణ్, మండల యూత్ సెక్రటరీ గోరె కోటి. గ్రామస్తులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి క్వార్టర్స్ ఎలాట్మెంట్ కౌన్సెలింగ్

**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్ట్ 10 (మనంప్రతినిధి) :** గౌతంపూర్ ఏరియాలోని టి2 టైప్ క్వార్టర్స్ (17వ బ్లాక్ నుండి 21వ బ్లాక్) వరకు ఉన్న క్వార్టర్స్ లలో నివాస ఉంటున్న ఉద్యోగులకు క్వాటర్స్ కౌన్సిలింగ్గౌతమ్ పూర్ ఏరియాలోని టి2 టైప్ క్వార్టర్స్



(17వ బ్లాక్ నుండి 21వ బ్లాక్) వరకు ఉన్న క్వాటర్స్ నివాసయోగంగా లేవని నిర్ధారించడం జరిగినందన ఆ క్వార్టర్స్ లలో నివాసం ఉంటున్న సింగరేణి ఉద్యోగులకు వారి సీనియార్టీ ప్రకారం సంబంధిత గని మరియు డిపార్ట్మెంట్ నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి గురువారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఆఫీస్ కాన్ఫరెన్స్ హాల్ లో క్వార్టర్స్ ఎలాట్మెంట్ కౌన్సిలింగ్ నిర్వహించి వారికి క్వార్టర్స్ అలాట్మెంట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అచ్యుతరామయ్య డివైఎస్ఈ (సివిల్) మరియు సీనియర్ పి.ఓ.లు ఏం.మురళి, జి.సుధాకర్ పాటు కొత్తగూడెం ఏరియా టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్, సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ సిహెచ్ సాగర్ మరియు క్వార్టర్ కౌన్సిలింగ్ కు వచ్చిన ఉద్యోగులు పాల్గొన్నారు

# 11 కిలోల గంజాయి పట్టివేత

## ఇద్దరు నిందితుల అరెస్టు

**ఇల్లందు, ఆగస్టు 11 (మనం న్యూస్):** ఇల్లందు నుండి కొత్తగూడెం వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్నటువంటి సమ్మక్క సారక్క గద్దల వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా ఒరిస్సా నుండి హైదరాబాదుకి యాక్టివా వెహికల్ లో సుమారు 11 కేజీల గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కరెంట్ ఆఫీస్ ఏరియాలో టీవీఎస్ అపాచీ వాహనం పై వరంగల్ జిల్లాకు తరలిస్తున్న వాహనదారుల్ని తనిఖీ చేయగా సుమారు నాలుగు కిలోల గంజాయిని పట్టుబడింది. అపాచీ వాహనంపై వెళ్తున్న వాహనదారున్ని అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసినట్లు సిఐ సర్వేశ్వరరావు, ఎస్ఐ బషీర్ అహ్మద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఎక్సైజ్ శాఖ కానిస్టేబుల్స్ కరీం బాలు సుధీర్ వెంకట్ హరీష్ హనుమంతరావులు పాల్గొన్నారు..



# రేషన్ డీలర్ల కమిషన్ పెంపు పట్ల హర్షం

## మరిపెడ మండల అధ్యక్షుడు కిషన్



**మరిపెడ, ఆగస్టు 10(మనం న్యూస్):** రేషన్ డీలర్స్ విజ్ఞప్తి మేరకు సీఎం కేసీఆర్ పెద్ద మనసుతో ఒక టన్ను బియ్యానికి కమీషన్ రూ.500 నుంచి 1400 పెంచుతూ తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్నామని, సీఎం కేసీఆర్ కు, అందుకు సహకరించిన డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ కు రుణపడి ఉంటామని మరిపెడ మండల రేషన్ డీలర్ల అసోషియేషన్ అధ్యక్షుడు కిషన్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నిర్ణయంతో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 17200 మంది రేషన్ షాపుల డీలర్లకు ఆర్థికపరమైనటువంటి భరోసా కల్పించి, వారికి రాష్ట్ర ప్రభుత్వం చేయూతనిచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ

**మరిపెడ, ఆగస్టు 10(మనం న్యూస్):** మరిపెడ ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ కు రాబోవు 3 సం. లకు నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గుండెపుడి లో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్.హుస్సేన్ నూతన కమిటీ గా అధ్యక్షుడు షేక్ ఫక్రుద్దీన్, ప్రధాన కార్యదర్శి బాధవత్ భద్రు, కోశాధికారి జాటోతు నరేష్ లను ప్రకటించారు. కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు నీలం రమేష్, మాజీ అధ్యక్షుడు బోడపట్ల లింగన్న, సీనియర్స్ రహిమోద్దీన్, సభ్యులు పగిళ్ళ శ్రీను, బ్రహ్మం, దశరథ, శ్రీకాంత్, రమేష్, నరేందర్, రవి, మధు, నాగ, రాజా, హెచ్డీ రవి పాల్గొన్నారు.



# కారు దిగనున్న ఆరుగురు సర్పంచులు

**ఆళ్లపల్లి, ఆగస్టు 10 (మనం న్యూస్):** మండల పరిధిలోని ఆరు గ్రామ పంచాయతీలో సర్పంచులు మూకుమ్మడిగా కారు దిగనున్నారు. మండల పరిధిలోని మర్కోడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం సర్పంచ్ లు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల నాయకత్వం సర్పంచ్ లను అవమానిస్తూ వ్యవహరించడం వల్ల త్వరలో టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయబోతున్నామని తెలిపారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రేగా కాంతారావు తో మాకు ఇటువంటి విద్వేషాలు లేవని మండల నాయకత్వం వల్లనే పార్టీని వీడనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్కోడ్ సర్పంచ్ కొమరం శంకర్ బాబు, సర్పంచ్ కొమరం నరసింహారావు, బోడైకుంట సర్పంచ్ పాలెం వెంకటనారాయణ, రాఘవాపురం సర్పంచ్ గొగ్గల ప్రేమకల, పెద్ద వెంకటాపురం సర్పంచ్ వజ్జ నరసింహారావు, అడవిరామారం సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**దమ్మపేట, ఆగస్టు 10(మనం న్యూస్) :** సత్తుపల్లి మండలం, నారాయణపురంలో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. దమ్మపేట మండలం, మందలపల్లికి చెందిన గొబ్బిలాల సాయి మనోజ్ (20) గురువారం సాయంత్రం నారాయణపురం మీదుగా ద్విచక్ర వాహనంపై తుంబూరు వెళ్తుండగా అతివేగంగా వస్తున్న లారీ ఒకటి నారాయణపురం మూల మలుపులో బలంగా ఢీకొన్నది. దీంతో సాయి మనోజు అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామస్తుల సమాచారం మేరకు సత్తుపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ ప్రారంభించారు.



# పలువురికి బలరాం నాయక్ పరామర్శ

**గూడూరు, ఆగస్టు 10(మనం న్యూస్) :** గూడూరు మండల పరిదిలోని సీతానాగారం, అప్పరాజు పల్లి గ్రామాలలో పలు కుటుంబాలను మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్ గురువారం పరామర్శించారు. చేన్న.వేంకట లక్ష్మి, నాగులపాటి.భద్రయ్య, మేరాడము జగదాంబ మృతదేహాలను సందర్శించి నివాళులర్పించారు. ఆయా కుటుంబాలకు అర్థిక సహాయంగా ఓక్కొక్క కుటుంబానికి ఐదు వేలు అందచేశారు. ఇటివల చనిపోయిన నేల్లూరి ముత్తమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. రెండు వేలు ఆర్థిక సాయం చేశారు. అనారోగ్యంతో బాధ పడ్తున్న బంటు వెంకటమ్మను పరామర్శించి రూ. 3 వేలు ఆర్థిక సాయం అందచేశారు.

# అనుమానాస్పదంగా నవవధువు మృతి

## ధర్మారం తండాలో విషాదం.....



**కేసముద్రం, ఆగస్టు 10 (మనం న్యూస్) :** కేసముద్రం మండలంలోని ధర్మారం తండా గ్రామపంచాయతీలో నవవధువు గుగులోతు బిందు వైఫ్ /ఆఫ్ రాందాస్, ఇంట్లోని నీటి సంపులో పడి మృతి చెందింది. భర్త అయినా రాందాస్ దివ్యాంగుడు. గురువారం రోజున ఉదయం సుమారు7 గంటల నుండి ఉదయం 8 గంటల మధ్యలో నీటి సంపులో పడి ఉన్న బిందును, గుగులోతు వెంకన్న చూసి భానోత్ చిన్నను పిలిచాడు. ఇద్దరు కలిసి నీటి సంపులో నుండి బయటకు తీశారు. చలనం లేని స్థితిలో ఉండటాన్ని గమనించి హుటాహుటిన మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ హాస్పిటల్కు ఆటోలో తరలిం చగా వైద్యుల పరీక్షించి మృతి చెందిందని తెలియజేసినారు. పోస్టుమార్టం అనంతరం ఇంటికి మృతదేహాన్ని తరలించినారు. జూలై 4, 2023 రోజున బిందుకు, రాందాస్కు వివాహమైంది. పెళ్లి జరిగిన కొన్ని రోజులకే ఇలా జరగడం చాలా బాధాకరమని తండావాసులు తెలియజేసినారు. బిందుది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం శేఖరం బంజర తండా (నవభారత్ లోపల) గ్రామం. మృతురాలి తండ్రి బాణోత్ శ్రీను కేసముద్రం మండలంలోని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. అనుమానాస్పద మృతి గా కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్ఐ కోకిల తిరుపతి తెలిపారు. చిన్నప్పటినుంచి ఫిట్స్ ఉన్నది నిజమే కానీ పెళ్లయిన కొన్ని రోజులకే ఇలా జరగడం దుఃఖాన్ని కలిగిస్తుందని మృతి పై విచారణ చేయాలని బాణోత్ శ్రీను కోరాడు.

# ఇండోర్ స్టేడియం ప్రారంభం

## షటిల్ ఆడిన మంత్రి సత్యవతి రాథోడ్



**మహబూబాబాద్, ఆగస్టు 10 (మనం న్యూస్) :** మహబూబాద్ జిల్లాలోని గిరిజన భవన్ లో 18 లక్షల 22 వేల అంచనా విలువతో నిర్మిచిన ఇండోర్ షటిల్ కోర్ట్ మరియు టేబుల్ టెన్నిస్ కోర్టును రాష్ట్ర గిరిజన, స్త్రీ – శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కొత్తగా ప్రారంభించిన ఇండోర్ స్టేడియంలో మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ శశాంక, ఎస్పీ శరత్ చంద్రపవార్ లు కొంచెం సేపు షటిల్ గేమ్ ఆడి సందడి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత ఒక్కొక్కటిగా ప్రారంభించుకుంటున్నామని తెలిపారు జిల్లా ఇంటిగ్రేటెడ్ కార్యాలయంతో సహా ఎస్పీ ఆఫీస్ జిల్లాకు కావలసిన అన్ని సౌకర్యాలు తెలంగాణ ప్రభుత్వం చేకూరుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**కేసముద్రం, ఆగస్టు 10(మనం న్యూస్) :** మండలంలోని తాళ్లపూస పల్లి గ్రామంలోని మాలవాడలో జడ్పీ నిధులు రూ.5 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం జడ్పీటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి గ్రామ సర్పంచ్ రావుల విజిత రవిచందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, సర్పంచ్ రావుల విజిత రవిచందర్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామంలోని మాలవాడలో ప్రజల సౌకర్యం సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావుల రవి చందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రావుల నవీన్ రెడ్డి, బారాస గ్రామ పార్టీ అధ్యక్షులు నరేటి సత్తయ్య, వార్డు సభ్యులు మల్లయ్య, దశరథం, శ్రీను,రామ్మూర్తి,మైదం రవి,కందుకూరు ఉప్పలయ్య,కందుకూరు కృష్ణ, తులసిమొగ్గ శేఖర్, తోకల శ్రీను, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయం

## – డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్



**మరిపెడ, ఆగస్టు 10(మనం న్యూస్):** అన్ని వర్గాల పేద ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉందని డోర్నకల్ శాసన సభ్యులు డీ.ఎస్ రెడ్యా నాయక్ అన్నారు. గురువారం ఆయన మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు గోడౌన్ లో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఎస్సీ కార్పొరేషన్ (2018–19) నుంచి మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ గుడిపుడి నవీన్ రావు, ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు, మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్న, మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ మహేందర్ రెడ్డి, ఎంపీడీవో కేలోతు ధన్ సింగ్, సూపరిన్డెంట్ శేశశైనం, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.



# జీపీల ఏర్పాటుపై ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

**మరిపెడ, ఆగస్టు 10(మనం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల పరిధిలోని ఎల్లారిగూడెం, జరుపుల తండలను కలిపి నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ప్రకటించింది. ప్రజా కోరిక మేరకు గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయటాన్ని హర్షిస్తూ అందుకు కృషి చేసిన డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ కు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, రామడుగు అచ్యుత రావు నేతృత్వంలో గ్రామస్తులు గురువారం సత్కరించారు. రాష్ట్రం లో 500ల జనాభా కలిగిన 3200 గిరిజన తండాలను, మారుమూల పల్లెలను నూతన గ్రామ పంచాయతీలు చేసిన ఘనత సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి దక్కిందని, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్, నవీన్ రావులు తెలిపారు. ఎల్లారిగూడెం, జరుపుల తండ ప్రజలు భారీఎత్తున వచ్చి ఎమ్మెల్యే గారికి నవీన్ రావుకు శుభాకాంక్షలు తెలిపారు.